ప్రత్యేక ప్రార్థనలు.. భక్తి గీతాలాపన

- చర్చిల్లో ప్రార్థనలకు భారీగా తరలివచ్చిన భక్తులు
- ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్న క్రైస్తవులు

ముషీరాబాద్‌లో ప్రార్థనా గీతాలు ఆలపిస్తున్న యువతులు

సికింద్రాబాద్‌లోని సెయింట్ మేరీ చర్చిలో నిర్వహించిన ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు

సికింద్రాబాద్‌లో క్రీస్తు విగ్రహం వద్ద చిన్నారితో కలిసి కొవ్వొత్తులు వెలిగిస్తూ..

ముషీరాబాద్, డిసెంబర్ 25: ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, భక్తీ గీతాలాపనలతో మార్మోగాయి. ఉదయం నుంచే వేలాది మంది క్రైస్తవ సోదరులు కుటుంబ సభ్యులతో కలిసి చర్చిలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీంతో పలు ప్రార్థనాలయాలు జన సంద్రంగా మారాయి. చర్చిల్లో ప్రత్యేక కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలోని ప్రధాన చర్చిలైన ఎంబీ చర్చి, ప్రేయర్ పవర్, మెస్సా, యునైటెడ్ ఫెలోషిప్, వెస్లీ చర్చి, హెబ్రోన్, మెథడిస్టు చర్చిల్లో వేదిలాది మంది పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు చర్చిలను వివిధ రాజకీయ పార్టీల నాయకులు సైతం సందర్శించి ప్రార్థనల్లో పాల్గొని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

బన్సీలాల్‌పేట్: న్యూబోయిగూడలోని సెయింట్ జాన్ మరియా వియాన్నే చర్చిలో బుధవారం క్రిస్మస్ సందర్భంగా సామూహిక ప్రార్థనలు జరిగాయి. క్రీస్తు ఏసు జననం, ఆయన శాంతి సందేశం గురించి రెవరెండ్ ఫాదర్ ప్రతాప్ వివరించారు. ఏసు కరుణతో దేశంలో ఎవరికి హాని జరగకూడదని, అందరూ సుఖ శాంతులతో ఉండాలని అన్నారు. చర్చి ఆవరణలో పశువుల పాకలో బాలఏసు జననం గురించి ప్రదర్శించిన బొమ్మల కొలువు అందరిని ఆకట్టుకున్నది. మేరిమాత గుహ వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు పావనీ, సభ్యులు అనాథలకు క్రిస్మస్ కానుకలను అందజేశారు. అడ్రియెల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పీపీ బెనర్జీ ఆధ్వర్యంలో జీసస్ లైట్స్ మినిస్ట్రీస్ చర్చిలో వితంతువులకు చీరలను, చిన్నారులకు క్రిస్మస్ కానుకలను అందజేశారు. చాచానెహ్రూనగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు విజయ్‌పాల్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ కె.హేమలత, బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మిపతి, దినేశ్, మౌళి, సత్యనారాయణ, దేవకుమార్ పాల్గొన్నారు.

సికింద్రాబాద్: క్రిస్మస్ వేడుకలను సికింద్రాబాద్‌లో ఘనంగా జరిగాయి. క్రిస్మస్ సందర్భంగా బుధవారం పలు చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక పార్థనలు చేశారు. చర్చిలను విద్యుదీపాలు, క్రిస్మస్ ట్రీలతో అందంగా అలంకరించారు. చిన్నా పెద్దా శాంటాక్లాజ్ వేషధారణలతో సందడి చేశారు. పలు పార్థనా మందిరాల్లో క్రీస్తు జననాన్ని వివరించేలా బొమ్మలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని మేడిబావిలో క్రిస్మస్ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బేతాళ నరేశ్, ప్రభుకుమార్, వినయ్, కళ్యాణ్, సోను, రఘు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి: గోల్కొండ క్రాస్ రోడ్స్‌లోని బ్రదర్ భక్తిసింగ్ స్థాపించి ప్రముఖ హెబ్రోను చర్చిలో క్రిస్మస్ బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బ్రదర్ కెప్టెన్ శామ్యూల్, బ్రదర్ ఇజ్రాయెల్ క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించారు. యేసు క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవడమే నిజమైన క్రిస్మస్ అన్నారు. ఈ సందర్భంగా హెబ్రోను చర్చి ఆధ్వర్యంలో క్రీస్తు సువార్త ర్యాలీని నిర్వహించారు. హెబ్రోను చర్చి ప్రతనిధులు పాల్గొన్నారు.

మారేడ్‌పల్లి: ఎలోహీమ్ హీలింగ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ గీతాలు ఆలపిస్తూ చేసిన నృత్యాలు ఆకర్షించాయి. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శాంటాక్లాజ్ వేషధారణలో చిన్నారులు సందడి చేశారు. కార్యక్రమంలో మినిస్ట్రీస్ ఫౌండర్ బ్రదర్ ప్యాట్రిక్, సభ్యులు పాల్గొన్నారు.

బొల్లారం: లాల్‌బజార్ గ్యారీసన్ వెస్లీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం రాజేశ్వర్ సాల్మన్ క్రిస్మస్ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టరేట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ మడ్‌ఫోర్డు కేజీఆర్ గార్డెన్‌లో లైఫ్ చేంజింగ్ రివైవల్ మినిస్ట్రీస్ ఫౌండర్ పీజే స్టీఫెన్‌పాల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అనంతరం భక్తులకు క్రిస్మస్ సందేశాన్ని అందించి క్రిస్మస్ కేక్ కేట్ చేశారు.

ముషీరాబాద్ పరిధిలోని చర్చి ప్రాంగణంలో...

మేడిబావిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవ సోదరులు

లాల్‌బజార్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న భక్తులు

మహిళలకు చీరలను అందజేసిన ట్రస్ట్ అధ్యక్షుడు బెనర్జీ

చాచానెహ్రూనగర్‌లో క్రిస్మస్ వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు

మారేడ్‌పల్లిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

బోయిగూడలోని మేరిమాత గుహ వద్ద కొవ్వొత్తులు వెలిగిస్తున్న భక్తులు

గోల్కొండ హెబ్రోన్ చర్చిలో ప్రార్థనలు..

క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శం

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

బేగంపేట్, డిసెంబర్ 25: ఏసు క్రీస్తు బోధనలు మానవళిని సన్మార్గంలో నడిపిస్తాయని ఏసు సూక్తులు ప్రతిఒక్కరూ ఆచరించదగినవని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచం మొత్తం గొప్పగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. సాటివారి పట్ల ప్రేమ త్యాగం కరుణ చూపాలని ఏసుక్రీస్తు తన సందేశంలో పేర్కొన్నారని తెలిపారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని నెల రోజుల ముందు నుంచే చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, రంగు రంగుల విద్యుత్ దీపాలను అలంకరించి ఏసుక్రీస్తును ఎంతో భక్తితో ఆరాదిస్తారని తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే క్రిస్మస్ తమ ఇంట సుఖ సంతోషాలను తీసుకొస్తుందని క్రైస్తువులు విశ్వసిస్తారని తెలిపారు.

ప్రసంగిస్తున్న పీజే స్టీఫెన్ పాల్

అనాథ చిన్నారులకు క్రిస్మస్ కానుకలను అందజేస్తూ..

క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా


ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు సురేశ్‌యాదవ్, చిరు వ్యాపారులు

బేగంపేట్, డిసెంబర్ 25: బేగంపేట్ డివిజన్‌లో ట్రాఫిక్ పోలీసులు విధిస్తున్న ఆంక్షల వల్ల తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని చిరు వ్యాపారులు పేర్కొన్నారు. ఇబ్బందుల నుంచి విముక్తి కలిగించాలని కోరారు. ఈ మేరకు చిరు వ్యాపారులంతా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన బుధవారం వారితో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిశారు. వారి ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించారు. పోలీసు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కృష్ణారావు హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు.

డిగ్రీ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి డా.బ్రిజేష్

డా.బ్రిజేష్

నేరేడ్‌మెట్, డిసెంబర్ 25: తెలంగాణ డిగ్రీ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా.బ్రిజేష్, ఉపాధ్యక్షుడిగా డా.జి. ఎన్ జగన్ ఎన్నికయ్యారు. బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ క్లబ్‌లో జరిగిన తెలంగాణ డిగ్రీ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ఎన్నికల్లోఎన్నుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ మల్కాజిగిరి కళాశాల నుంచి టీజీసీటీఏకి ఇద్దరు అభ్యర్థులు ఎన్నికవ్వడం సంతోషంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

సామాజిక చైతన్యానికి మాలపల్లి బాటలు


సంస్మరణ సభలో మాట్లాడుతున్న తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాశేశ్వరం శంకరం

ముషీరాబాద్, డిసెంబర్ 25: వంద ఏళ్ల క్రితమే మాలపల్లి నవల రాసి సమాజంలో రుగ్మతలను ఎండగట్టిన ఉన్నవ లక్ష్మీనారాయణ సామాజిక చైతన్యానికి బాటలు వేశారని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాశేశ్వరం శంకరం అన్నారు. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో ఉన్నవ లక్ష్మీనారాయణ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఉన్నవ లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు నవలా సాహిత్యంలో ఉన్నవ లక్ష్మీనారాయణది ప్రత్యేక స్థానం అని అభివర్ణించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కవుల సంఘం అధ్యక్షుడు సుతారపు వెంకటనారాయణ, ఎస్‌బీ రామ్, మిద్దె సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నతోకట్ట అయ్యప్ప సొసైటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మండలి పూజలు బుధవారం వైభవంగా నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు.

– బొల్లారం

బోరబండలో అయ్యప్ప పూజ

ఎర్రగడ్డ, డిసెంబర్ 25: బోరబండ డివిజన్ సైట్-2 కాలనీలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ 16వ వార్షికోత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం ఆలయంలో గణపతి హోమం, 108 కళశాలతో రుద్రాభిషేకం, మహా అన్న ప్రసాదం, మహా పడిపూజ తదితర కార్యక్రమాలు కొనసాగాయి. నేటి(గురువారం)తో ఈ ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ పేర్కొన్నారు. ప్రత్యేక పూజలో లక్ష్మణ్‌గౌడ్‌తో పాటు కమిటీ సభ్యులు బాలకృష్ణ, విజయకుమార్, తివారి, సత్యనారాయణ, సోమేష్, సురేష్ గోవింద్, శ్రీను, మధు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులివ్వాలి

12వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 25: మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కోరారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ 12వ వార్డులో రూ. 10 లక్షల నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను, రూ. 18 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు కేటాయించి పనులు చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి కౌన్సిలర్లు అనురాధ యాదగిరి గౌడ్, రమేష్‌గౌడ్, వెంకటేష్, సరిత, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి

కాప్రా డిసెంబర్ 25 : గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కుషాయిగూడ వెంకటేశ్వ రస్వామి ఆలయం పక్కలైన్‌లో గుర్తు తెలియని మహిళ శాంతమ్మ(45)ఉందని సమాచారం తెలియడంతో పోలీసులు ఆమె ను గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స చేయించారు. డిశార్జు అయిన తరువాత ఆమె చక్రీపురం ఓల్డ్ ఏజ్ హోంలో చేర్పించారు. అక్కడ ఆమె అనారోగ్యంతో మంగళ వారం మృతిచెందినట్లు తెలిపారు.తెలుగు భాష మాట్లాడు తుంది. మతిస్థిమితం సరిగా లేదన్నారు.శవపరీక్ష నిమిత్తం గాంధీ మార్చిరీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

కొండాపూర్: ఆలిండియా క్రాఫ్ట్స్ మేళాలో భాగంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనల్లో పలువురి నృత్యకారుల ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బుధవారం కూచిపూడి, ఒడిస్సీ, పురూలియా చౌ నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. రఘుపాత్రుని శ్రీకాంత్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు, సుస్మిత శిష్య బృందం ప్రదర్శించిన ఒడిస్సీ నృత్యాలు, సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ రూప్ చంద్ బృందం ప్రదర్శించిన పురూలియా ఆకట్టుకున్నాయి.